



EVENING EDITION
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
శుక్రవారం
04 అక్టోబర్ 2024
పేజీలు: 02




## అన్నపూర్ణ అలంకారంలో భద్రకాళీ అమ్మవారు

ప్రసిద్ధ భద్రకాళీ ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రెండో రోజైన నేడు భద్రకాళి అమ్మవారు అన్నపూర్ణ అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళీ శేషు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం ఆలయ ప్రాంగణంలో భక్తులు బారులు తీరారు. ఉత్సవాల్లో తొలిరోజైన గురువారం.. భద్రకాళీ మాత బాలాత్రిపుర సుందరిగా దర్శనమిచ్చారు.ఇక భద్రాచలం రామాలయంలో దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఆదిలక్ష్మి అలంకరణలో శ్రీలక్ష్మీతాయారు అమ్మవారు దర్శనమిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి విశేష అభిషేకం, అలంకార దర్శనం నిర్వహించారు. మధ్యాహ్నం మహా నివేదన, అనంతరం సామూహిక కుంకుమార్చన నిర్వహిస్తారు. సాయంత్రం విశేష దర్బారు సేవ, మంత్ర పుష్పం, తిరువీధి సేవ నిర్వహించనున్నారు.

# స్వంతంత్ర సిట్ ఏర్పాటు చేసిన సుప్రీం కోర్టు



స్వతంత్ర దర్యాప్తు ఉంటే మంచిది.సీబీఐ నుంచి ఇద్దరు, రాష్ట్ర ప్రభుత్వ నుంచి ఇద్దరు ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒకరు ఉండొచ్చు కదా. రాజకీయంగా లడ్డూపై వ్యాఖ్యలు చేయొద్దు. సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఐదుగురు సభ్యులతో దర్యాప్తు. స్వంతంత్ర సిట్ ఏర్పాటు చేసిన సుప్రీం కోర్టు. లడ్డూ కల్తీ జరిగితే చాలా తీవ్రమైన అంశం' అని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఈ క్రమంలోనే సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఐదుగురు సభ్యులతో దర్యాప్తు. స్వంతంత్ర సిట్ ఏర్పాటు చేసింది సుప్రీంకోర్టు. సిట్ సభ్యులుగా ఇద్దురు సీబీఐ నుంచి, ఇద్దరు రాష్ట్ర ప్రభుత్వం నుంచి, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ఇండియా నుంచి ఒకరు దర్యాప్తు చేపట్టనున్నారు. కాగా సెప్టెంబరు 30న ఈ కేసును విచారించిన సుప్రీం.. సిట్ దర్యాప్తును కొనసాగించాలా లేదా స్వతంత్ర సంస్థతో విచారణ చేపట్టాలా అనే విషయంలో తమకు సహకరించాలని మెహతాను కోరిన విషయం తెలిసిందే. నెయ్యి కల్తీ పై ఆధారాలు లేకపోయినా కోట్లాది భక్తుల మనోభావాలను గాయపరిచే విధంగా చంద్రబాబు వ్యవహరించారని గత విచారణలో వ్యాఖ్యానించింది. కల్తీ అంశంపై వాస్తవాలు నిర్ధారణ కోసం సిట్ దర్యాప్తు కొనసాగుతుండగానే మీడియా ముందుకు వెళ్లడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. భగవంతుడిని రాజకీయాల్లోకి లాగొద్దని హితవు పలికింది. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు బాధ్యతగా ఉండాలి. జూలైలో రిపోర్టు వస్తే .. సెప్టెంబర్‌లో మీడియాకు ఎందుకు చెప్పారు ?. సున్నితమైన అంశాలపై మాట్లాడే ముందు ఒకటికి రెండుసార్లు వెరిఫై చేసుకోవాలి. కోట్లాదిమంది శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. తిరస్కరించిన నెయ్యి లడ్డు తయారీలో వాడలేదని ఈవోనే స్వయంగా చెబుతున్నారు కదా?కల్తీ నెయ్యి వాడినట్లు రుజువులు ఉన్నాయా ?. సిట్ వేసిన తర్వాత మళ్లీ మీడియాకు ఎందుకు వెళ్తున్నారు' అంటూ ప్రశ్నలు వేసింది. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక టీటీడీ తరుపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా నీళ్లు నమిలారు.




# కలి మూవీ రివ్యూ

ప్రిన్స్, నరేశ్ అగస్త్య ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'కలి'. ట్రైలర్‌తోనే కాస్త అంచనాలు పెంచేసిన ఈ సినిమా ఇప్పుడు థియేటర్లలోకి వచ్చేసింది. సైకలాజికల్ థ్రిల్లర్ కథ, కలి పురుషుడు అనే డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తీశారు. ఇంతకీ ఈ మూవీ ఎలా ఉంది? ఏంటనేది ఇప్పుడు రివ్యూలో చూద్దాం..


శివరామ్ (ప్రిన్స్) యూనివర్శిటీలో ప్రొఫెసర్. ఎవరు ఏం సహాయం అడిగినా కాదనకుండా చేస్తుంటాడు. ఈ క్వాలిటీ నచ్చే వేద (నేహా కృష్ణన్) అనే అమ్మాయిని ఇతడిని ప్రేమిస్తుంది. ఇంట్లో వాళ్లని ఎదురించి వచ్చి మరీ పెళ్లి చేసుకుంటుంది. కొన్ని పరిస్థితుల వల్ల మంచిగా బతికే శివరామ్.. కష్టాల పాలవుతాడు. ఆత్మహత్య ప్రయత్నం చేస్తాడు. దీంతో కలియుగాన్ని పాలించే కలి పురుషుడు (నరేశ్ అగస్త్య) ఎంట్రీ ఇస్తాడు. తర్వాత ఏమైంది? అనేదే మిగతా స్టోరీ. ప్రస్తుత సమాజంలో ఆత్మహత్యలు ఎక్కువైపోయాయి. అడిగిన ఫోన్ కొనివ్వలేదనో, లవర్ బ్రేకప్ చెప్పిందనో ప్రతి చిన్న విషయానికి చాలామంది తమ ప్రాణాల్ని చిన్న వయసులోనే తీసేసుకుంటున్నారు. అలా భార్య వదిలేసిందని, అందరూ మోసం చేశారని అనుకునే వ్యక్తి చనిపోవాలని ఫిక్స్ అవుతాడు. సరిగ్గా ఆ టైంలో కలిపురుషుడు ఎంట్రీ ఇస్తే.. తర్వాత ఏం జరిగిందనేదే 'కలి' థీమ్. ఆత్మహత్య సరైన పని కాదని ఇప్పటికే చాలా సినిమాల్లో చూపించారు. కానీ ఇందులో చెప్పిన, చూపించిన విధానం ఇంప్రెసివ్‌గా అనిపించింది. ఎందుకంటే కలియుగాన్ని ఏలే కలి పురుషుడు భూమ్మీదకు రావడమేంటి? చనిపోవాలనుకునే మనిషితో డిస్కషన్ పెట్టడమేంటి అనిపిస్తుంది గానీ చూస్తున్నంతసేపు భలే ఇంట్రెస్టింగ్‌గా అనిపిస్తుంది. దేవుడు మనం ఎన్నాళ్లు బతకాలనేది నిర్ణయిస్తాడు. కానీ మనం ఇలా ఆత్మహత్యలు చేసుకోవడం కరెక్ట్ కాదనే పాయింట్‌ని సైకలాజికల్ థ్రిల్లర్ కథతో చెప్పడం బాగుంది. నిడివి కూడు కేవలం గంటన్నరే. ఇలా ప్లస్సలు ఉన్నట్లే మైనస్సులు కూడా ఉన్నాయి. సినిమా అంతా కూడా శివరామ్, కలి పాత్రల మధ్య తిరుగుతుంది. యుగాలు, చనిపోవాలనుకున్న వాడితో గేమ్ ఆడటం బాగున్నప్పటికీ పదే పదే ఒకే సన్నివేశాలు చూసిన ఫీలింగ్ కలుగుతుంది.

ఎవరెలా చేశారు?

శివరామ్ పాత్ర చేసిన ప్రిన్స్ ఆకట్టుకున్నాడు. డిఫరెంట్ ఎమోషన్స్ బాగానే పలికించాడు. కలి పురుషుడిగా చేసిన నరేశ్ అగస్త్య సెటిల్డ్ యాక్టింగ్ చేశాడు. వేదగా చేసిన నేహాకృష్ణ ఉన్నంతలో పర్వాలేదనిపించింది. మిగిలిన పాత్రధారులు అంతా ఓకే. టెక్నికల్ విషయానికొస్తే స్టోరీ మంచి ఐడియా. కమర్షియల్ అంశాలు అని కాకుండా దర్శకుడు శివ శేషు.. చెప్పాలనుకున్న విషయాన్ని ఫెర్ఫెక్ట్‌గా చెప్పాడు. సినిమాటోగ్రఫీ ఓకే. బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ మూవీకి తగ్గట్లు ఉంది. బడ్జెట్ పరిమితులు కనిపిస్తాయి గానీ ఉన్నంతలో బాగా తీశారు. ఇక చివర్లో సీక్వెల్ ఉంటుందని కూడా హింట్ ఇచ్చారు.

# స్వాగ్ రివ్యూ

'సామజవరగమన' 'ఓం భీం బుష్' వంటి హిట్ సినిమాలతో ఫామ్లో ఉన్నాడు శ్రీవిష్ణు. ఇప్పుడు హ్యాట్రిక్ కొట్టాలని 'స్వాగ్ ' అనే మూవీ చేశాడు. తనకి 'రాజ రాజ చోర' వంటి డీసెంట్ హిట్ ఇచ్చిన హసిత్ గోలి ఈ చిత్రానికి దర్శకుడు. రీతూ వర్మ, దక్ష నాగర్కర్ హీరోయిన్లు. 'పీపుల్ మీడియా ఫ్యాక్టరీ' సంస్థ పై టి.జి.విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఓ పక్క 'దేవర' 'సత్యం సుందరం' వంటి క్రేజీ సినిమాలు థియేటర్లలో ఉన్నప్పటికీ.. వాటి పోటీని తట్టుకుని నిలబడాలి అంటే 'శ్వాగ్' మంచి టాక్ తెచ్చుకోవాలి. మరి ఆ రేంజ్ స్టఫ్ ఇందులో ఉందో లేదో తెలుసుకుందాం రండి..




శ్వాగనిక వంశానికి చెందిన కథ ఇది. 1550 ల టైంలో మాతృస్వామ్యం, పితృస్వామ్యం అంటూ మగాళ్ల మధ్య ఆడవాళ్ల ఆధిపత్య తగాదాలు ఉంటాయి. భవభూతి మహారాజు(శ్రీవిష్ణు) తన సతీమణి(రీతువర్మ) ని గుప్పెట్లో పెట్టుకోవాలని ఓ పథకం పన్నుతాడు. అందులో విజయం సాధిస్తాడు. అప్పటి నుండి రాజ్యంలోని మహిళలు అంతా అతని ఆధీనంలో ఉంటారు. మగవాళ్ళు పెత్తనం చేయాలి,, ఆడవాళ్లు మగవాళ్లకి సేవలు చేయాలి అనేది అతను నిర్దేశిస్తాడు. అదే క్రమంలో తన రాజ్యంలో ఉన్న ఓ నపుంసకుడిని చంపేసి.. ఇలాంటి వాళ్ళు తన రాజ్యంలో ఉండకూడదు అంటూ తీర్మానిస్తాడు. అయితే తన తర్వాతి సంతతిలో యభూతి(శ్రీవిష్ణు) కి వరుసగా ఆడపిల్లలు పుడతారు. తర్వాత మగపిల్లలు కవలలుగా పుడతారు కానీ.. తన స్నేహితుడు(సునీల్) కి మగపిల్లలు లేరని తన ఇద్దరి పిల్లల్లో ఒకరిని దానం చేసేస్తాడు. వీరిలో ఒకరు నపుంసకులుగా పుట్టారని తర్వాత తెలుస్తుంది. మరోపక్క స్నేహితుడు తన కొడుకుని తీసుకుని వేరే ఊరుకి వెళ్లిపోతాడు. అతని దగ్గర పెరిగిన భవభూతి(శ్రీవిష్ణు) కిరాతకుడు అవుతాడు. మరోపక్క నపుంసకుడు అయినటువంటి విభూతిని.. వదిలేసి దూరంగా వెళ్లిపోతాడు (యభూతి). ఈ క్రమంలో భవభూతి కొడుకు సింగ(శ్రీవిష్ణు), అనుభూతి(రీతూ వర్మ) ..ల కథేంటి అనేది మిగిలిన కథ.

దర్శకుడు హసిత్ గోలి ఎంపిక చేసుకున్న పాయింట్ బాగుంది. కానీ టేకింగ్ చాలా గందరగోళంగా ఉంటుంది. ఫస్ట్ హాఫ్ లో దాదాపు 40 నిమిషాల వరకు కథేంటో అర్థం కాదు. ఆ టైంలో వచ్చే కామెడీని కూడా మనం పూర్తిగా ఆస్వాదించలేం. అయితే భవభూతి ఫ్లాష్ ఎపిసోడ్ ఆసక్తిని కలిగిస్తుంది. ఇంటర్వెల్ బ్లాక్ గజిబిజిగా అనిపించినా ఓకే అనిపిస్తుంది. మొత్తంగా ఫస్ట్ హాఫ్ జస్ట్ యావరేజ్ అనొచ్చు. ఇక సెకండాఫ్ విషయానికి వస్తే.. యభూతి ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ ను బాగానే డిజైన్ చేశారు. కొన్ని బ్లాక్స్ బాగున్నాయి. కానీ క్లైమాక్స్ మళ్ళీ గందరగోళంగానే ముగుస్తుంది. 'లింగ వివక్ష అనేది సమాజానికి చీడ' అన్నట్టు ఓ లైన్ తో ముగించారు. కానీ అర్ధాంతరంగానే సినిమా ముగిసిన భావన కలుగుతుంది. స్క్రీన్ ప్లే చాలా కన్ఫ్యూజింగ్ గా ఉంటుంది. కొన్ని డబుల్ మీనింగ్ డైలాగులు నవ్వించేలా ఉన్నాయి కానీ.. ఓపిగ్గా చూస్తే తప్ప అవి ఎంజాయ్ చేసేలా లేవు. సినిమా మొత్తం అటెన్షన్ తో.. ఇంకో మాటలో చెప్పాలంటే బుర్రపెట్టి చూస్తే తప్ప తొందరగా అర్థం కాదు. బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కొన్ని చోట్ల బాగుంది. పాటలు అయితే ఒక్కటి కూడా వినసొంపుగా లేవు.

నటీనటుల విషయానికి వస్తే.. శ్రీవిష్ణు ... భవభూతి మహారాజు, యభూతి,భవభూతి, విభూతి, సింగ వంటి పాత్రలు చేశాడు. యభూతి పాత్ర ఎమోషనల్ గా కనెక్ట్ అయ్యే విధంగా ఉంటుంది. భవభూతి పాత్ర అక్కడక్కడా నవ్విస్తుంది. రీతూ వర్మ.. నటనలో కొత్తదనం ఏమీ లేదు. కానీ ఉన్నంతలో ఆమె బాగానే చేసింది. దక్ష కంటే కూడా మీరా జాస్మిన్, శరణ్య ప్రదీప్..ల పాత్రలు బెటర్ గా ఉన్నాయి.

# హాట్ లక్స్‌లో ప్రగ్యా

హిందీ సినిమా 'ఖేల్ ఖేల్ మే' సినిమాలో 'హౌలీ హౌలీ' సాంగ్ గురువారం విడుదల చేశారు. ఆ కార్యక్రమంలో ప్రగ్యా జైస్వాల్ సెంట్రాఫ్ ఎట్రాక్షన్ అయ్యారు. తెలుగు ప్రేక్షకులు ఒక్క క్షణం షాక్ అయ్యే మూమెంట్ ఇది. తమ కళ్లను తాము నమ్మలేని పరిస్థితి. వరుణ్ తేజ్ 'కంచె' సినిమాలో క్యూట్ క్యూట్ స్మైల్ తో మెస్మరైజ్ చేసిన ప్రగ్యా జైస్వాల్ ను చూసి... ఆ అమ్మాయే ఈ హీరోయినా? అనుకునే రేంజ్ ట్రాన్స్ఫర్మేషన్ కదూ ఇది. హిందీ సినిమా ప్రమోషన్స్ కోసం ఆవిడ ఇలా రెడీ అయ్యారు.ప్రగ్యా జైస్వాల్ నటించిన లేటెస్ట్ హిందీ సినిమా 'ఖేల్ ఖేల్ మే'. అక్షయ్ కుమార్, వాణీ కపూర్ జంటగా నటించారు. ఆ సినిమాలో ఆదిత్య సీల్ కు జంటగా ప్రగ్యా జైస్వాల్ నటించారు. ఆ సినిమాలో 'హౌలీ హౌలీ' పాటను విడుదల చేశారు. ఆ కార్యక్రమంలో ప్రగ్యా జైస్వాల్ ఇలా సందడి చేశారు.



## యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం..
# 10 మంది కూలీలు మృతి

ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో శుక్రవారం(అక్టోబర్4) తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వారణాసి ప్రయాగ్‌రాజ్ హైవేపై కట్కా గ్రామం సమీపంలో ట్రాక్టర్‌ను ట్రక్కు వేగంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ట్రాక్టర్ ట్రాలీ ఏకంగా పక్కనున్న కాలువలో ఎగిరిపడింది. దీంతో ట్రాలీలో ఉన్న 10 మంది కూలీలు మృతిచెందారు. ముగ్గురు గాయపడ్డారు. గాయపడిన వారిని వారణాసి ట్రామా సెంటర్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్సనందిస్తున్నారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనాస్థలానికి



చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ట్రక్కు ట్రాక్టర్‌ను వెనుక నుంచి వేగంగా ఢీకొట్టడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసు ఉన్నతాధికారి అభినందన్ తెలిపారు.

## పునరావాస కేంద్రం నుంచి
# పారిపోయిన ఇద్దరు బాలికలపై..
### ఐదుగురు యువకుల అత్యాచారం

జనగామ ప్రాంతానికి చెందిన బాలిక(14), మల్కాజిగిరికి చెందిన బాలిక(15) ఇద్దరికీ తల్లిదండ్రులున్నా.. వేర్వేరు కారణాలతో వారిని పునరావాస కేంద్రంలో చేర్పించారు. బాలికల మధ్య స్నేహం. పెరిగి.. పారిపోవాలని పథకం వేశారు. బాలికల్లో ఒకరు బస్టాండ్ సమీపాన పాన్‌షాప్ నిర్వాహకుడు సాయిదీప్ దగ్గర ఫోన్ తీసుకుని తనకు పరిచయస్థుడైన నాగరాజుకు ఫోన్ చేసింది. అతడు వచ్చి, ఆశ్రయం కల్పిస్తానంటూ తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. బస్టాండు దగ్గరే మరో బాలిక ఒంటరిగా ఉండిపోవడాన్ని గమనించిన పాన్‌షాప్ నిర్వాహకుడు సాయిదీప్. బాలికల విషయం తెలుసుకున్న సాయిదీప్ ఆశ్రయం కల్పిస్తానని పక్కనే ఉన్న బేకరీకి తీసుకెళ్లాడు.. బేకరీ నిర్వాహకుడు రాజు మరియు ఇతర స్నేహితులు అఖిల్, రోహిత్లు హైదరాబాద్ తీసుకెళ్తామంటూ.. కారులో



వేర్వేరు ప్రాంతాల్లో తిప్పుతూ లైంగిక దాడికి పాల్పడి తిరిగి బస్టాండ్ దగ్గర వదిలిపెట్టారు. బాలికలు తమపై లైంగిక దాడి జరిగిందని తెలిపారు. సైదాబాద్ పోలీసులు ఐదుగురు యువకులపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4 PM



## డీఎస్పీగా నిఖత్ జరీన్

తెలంగాణకు చెందిన భారతీయ మహిళ బాక్సర్ నిఖత్ జరీన్ ఇవాళ డీఎస్పీగా ఉద్యోగం పొందారు. వరుసగా రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన ఆమె, సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా లాఠీని అందుకున్నారు. ఇవాళ హైదరాబాద్‌లోని ఎల్బీస్టేడియంలో జరిగిన చీఫ్ మినిస్టర్ కప్ 2024 క్రీడలు కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ నిఖత్ జరీన్ గురించి మాట్లాడుతూ కొనియాడారు. తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి కష్టపడ్డారని, ఇప్పుడు ఆ కష్టమే ఆమెను ఈ స్థాయిలో నిలబెట్టిందని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఆమె డీఎస్పీగా ఉద్యోగం పొందిన నేపథ్యంలో ఇవాళ పోలీసు డ్రెస్ లో ప్రత్యక్షమయ్యారు. దీంతో బాక్సర్‌గానే కాకుండా న్యాయాన్ని చట్టాన్ని కాపాడే లేడీ సింహంగా ఉందంటూ నెటిజన్లు సైతం సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు.

## ఢిల్లీలో మళ్లీ పెరిగిన కాలుష్యం

నైరుతి రుతుపవనాలు వెళ్లిపోవడంతో దేశ రాజధాని ఢిల్లీ పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది.గురువారం (అక్టోబర్3)ఢిల్లీలో కాలుష్యం పెరిగినట్లు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్(ఏక్యూఐ) సూచించింది. ఢిల్లీ-గజియాబాద్ బోర్డర్‌లోని ఆనంద్ విహార్‌లో ఏక్యూఏ ఏకంగా 389గా నమోదైంది.దీంతో ఢిల్లీలో అత్యంత కాలుష్య ప్రాంతంగా ఆనంద్‌విహార్ రికార్డులకెక్కింది. ఆనంద్ విహార్ తర్వాత ముండ్కా,ద్వారకా, వాజీపూర్‌లలోనూ కాలుష్యం ఏక్యూఐపై 200 పాయింట్లుగా నమోదైంది.అయితే గురుగ్రామ్,ఫరీదాబాద్‌లలో మాత్రం కాలుష్యం ఏక్యూఐపై అత్యంత తక్కువగా 58,85గా రికార్డయింది. ఢిల్లీలో వాయు కాలుష్యం తగ్గించడానికి పంజాబ్,హర్యానా ప్రభుత్వాలు కేవలం సమావేశాలు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గురువారమే సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడం గమనార్హం.





## రైల్వే ఉద్యోగులకు కేంద్రం భారీ బోనస్

రైల్వే ఉద్యోగులకు కేంద్రం శుభవార్త..11 లక్షల మందికి లబ్ది చేకూరేలా మోడీ కేబినేట్ నిర్ణయం తీసుకుంది. మూడోసారి అధికారంలోకి వచ్చాక ఉద్యోగుల కోసం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నామని.. ఫోర్ట్ ఉద్యోగుల కోసం ప్రోడక్టివిటీ లింక్ రివార్డ్ ప్రకటించింది కేంద్రం. దీంతో 20,704 మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. అటు 198 కోట్ల plr కోసం ఖర్చు కూడా ప్రకటన చేసింది. అటు రైల్వే ఉద్యోగుల కోసం ప్రోడక్టివిటీ లింక్డ్ బోనస్ ప్రకటించిన కేంద్రం…ఈ మేరకు ప్రకటన చేసింది. రైల్వే ఉద్యోగులకు 2029 కోట్ల తో ప్రోడక్టివిటీ లింక్డ్ బోనస్ ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. దీంతో 11,72,240 కోట్ల రైల్వే ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. ఇక అటు రైతులు ఆదాయం పెంచేందుకు, ఫుడ్ సెక్యూరిటీ కోసం పీఎం రాష్ట్ర వికాస్ యోజన, కృషోన్నతి యోజన కోసం 1,01,321 కోట్ల రూపాయలు కేటాయించేందుకు ముందుకు వచ్చింది కేబినేట్.

## డైరెక్టుగా ఓటీటీలోనే ఇండియన్ 3

కమల్‌హాసన్ టైటిల్ రోల్ పోషించిన చిత్రం ఇండియన్ 2. శంకర్ దర్శకత్వంలో పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా భారతీయుడు ప్రాంఛైజీలో తెరకెక్కిన ఈ చిత్రం జులై 12న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజైంది. తమిళం, తెలుగుతోపాటు పలు ప్రధాన భారతీయ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకుల అంచనాలు అందుకోలేకపోయింది. డియన్ 2 ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో మేకర్స్ ఈ ప్రాంఛైజీలో రాబోతున్న ఇండియన్ 3ని థియేటర్లలో రిలీజ్ చేసే రిస్క్ చేయడానికి రెడీగా లేరని.. నేరుగా ఓటీటీలో విడుదల చేసేందుకు రెడీ అవుతున్నారని ఇప్పటికే వార్తలు వచ్చాయి. ఈ వార్తలే నిజమయ్యాయి. ఇండియన్ 3 పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో ప్రీమియర్ కానుంది. 2025 జనవరిలో ఈ చిత్రం డిజిటల్ రిలీజ్ కానుందని తెలియజేశారు. అయితే ఏ తేదీన స్ట్రీమింగ్ కానుందనేది మాత్రం క్లారిటీ రావాల్సి ఉంది.






## దేవీ నవరాత్రి పూజల్లో పాల్గొన్న సమంత

దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం తొలి రోజు కావడంతో దేశ వ్యాప్తంగా భక్తులు పూజల్లో పాల్గొన్నారు. ఇక టాలీవుడ్ స్టార్ నటి సమంత సైతం తొలి రోజు అమ్మవారిని కొలిచారు. తమిళనాడులోని కోయంబత్తూర్‌లో గల ఈషా ఫౌండేషన్‌కు వెళ్లిన సామ్.. అక్కడ తన విలువైన సమయాన్ని గడిపారు. అక్కడ నిర్వహించిన దేవీ నవరాత్రి పూజల్లో పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. ఈ సందర్భంగా అందరికీ నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.

## వాట్సప్ కాల్ చేసి డిజిటల్ అరెస్ట్ పేరిట మోసం..

రూ.10.61 కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్‌కు చెందిన వృద్ధుడు(73) తనకు ఎలాంటి సంతానం లేకపోవడంతో డబ్బునంతా బ్యాంకులో జమ చేసుకున్నాడు. అయితే ఈ సంవత్సరం జులై 8న ఆ వృద్ధుడికి సైబర్ మోసగాడు వాట్సప్ కాల్ చేసి, ముంబైలో తన పేరు మీద ఒక బ్యాంకు అకౌంట్ తెరిచారని, దాని మీద మనీలాండరింగ్ జరిగిందని ఆ వృద్ధుడిని భయపెట్టారు. అంతేకాకుండా వాట్సప్‌లో ఈడీ, ఐటీ విభాగాల పేరిట కొన్ని లేఖలు కూడా పంపించాడు.. తనకు ఈ మనీలాండరింగ్‌కి సంబంధం లేకుండా చేయాలంటే తాము చెప్పినట్టు వినాలని వృద్ధుడిని భయపెట్టారు. మనీలాండరింగ్‌కి వీరికి సంబంధం లేదని తేలాలంటే తమ ఖాతాల్లోని డబ్బును అలానే హిందూ వివాహచట్టం ప్రకారం తన భార్య పేరిట ఉన్న ఖాతాలోని డబ్బును కూడా తమకు పంపాలని.. నేరంతో మీ డబ్బుకు సంబంధం లేదని మా దర్యాప్తులో తేలితే మూడే రోజుల్లో మీ డబ్బు తిరిగి ఇచ్చేస్తామని, అవసరమైతే మేమే కోర్టుకు హాజరవుతామాని నమ్మించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే 3-7 ఏళ్ల శిక్ష తప్పదని, లేదంటే ఇప్పుడే పోలీసులు తమని అరెస్ట్ చేస్తారని భయపెట్టారు. దీంతో గత జులై 8 నుంచి 26 వరకు 11 విడతలుగా తమ ఖాతాల్లోని మొత్తం రూ.10,61,50,000లను నేరగాళ్లు సూచించిన ఖాతాల్లోకి వృద్ధుడు పంపించాడు.. ఆ తర్వాత సైబర్ నేరగాళ్లు కాల్ చేయడం మానేశారు. నేరంతో సంబంధం లేదని తేలితే మూడు రోజుల్లోనే డబ్బును తిరిగి ఖాతాలకు బదిలీ చేస్తామని చెప్పి, రోజులు గడిచినా ఎలాంటి స్పందన లేకపోవడంతో వృద్ధ దంపతులు టీజీసీఎస్బీకి ఫిర్యాదు చేశారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఝూన్సీ, గోరఖ్పూర్, వారణాసి, బెంగళూరు, గురుగ్రామ్, బిహార్, మణిపుర్లలోని పలు ప్రాంతాలకు చెందిన ఖాతాలకు ఆ డబ్బు వెళ్లిందని గుర్తించారు.





## దిశా హాట్ లుక్స్

దిశా పటానీ.. ఈ బ్యూటీ తెలుగులో పూరీ జగన్నాథ్ డైరెక్షన్ లో తెరకెక్కిన 'లోఫర్' నటించి మెస్మారైజ్ చేసింది. మోడలింగ్ నుంచి వచ్చిన దిశా ఎప్పటికపుడు తన హాట్ ఫోటో షూట్‌స్‌తో రెచ్చిపోతూ సోషల్ మీడియాను హీట్ పుట్టిస్తూ ఉంది. బాలీవుడ్ బ్యూటీ దిశా పటాని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'లోఫర్' సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి హీరోయిన్‌గా తెరంగేట్రం చేసింది ఈ హాట్ బ్యూటీ దిశా పటానీ. 'లోఫర్'మూవీ ఫ్లాపైనా.. ఈ సినిమాలో బ్యూటీ గ్లామర్ షోకు తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. మోడలింగ్ నుంచి ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు ఎప్పటికపుడు తన హాట్ ఫోటోలను నెట్టింట్లో షేర్ చేస్తూ.. కుర్రాళ్లకు నిద్ర లేకుండా చేస్తుంది.ఈ ఏడాది ప్రారంభంలో సిద్ధార్థ్ మల్హోత్ర హీరోగా నటించిన 'యోధ'లో ఓ నెగిటివ్ పాత్రలో మెప్పించింది. సినిమాల్లో క్యూట్ క్యూట్ గా నటిస్తూ ప్రేక్షకులకు తెగ నచ్చేస్తుంటది ప్రముఖ హీరోయిన్ దిశా పటాని.




## హైదరాబాద్‌లో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే

గ్రేటర్ హైదరాబాద్‌లో డిజిటల్ కార్డుల సర్వేను పైలట్ ప్రాజెక్ట్ కింద శుక్రవారం నుంచి మొదలుపెట్టనున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 24 నియోజకవర్గాల్లోని 25 వేల కుటుంబాల ఇండ్లకు వెళ్లి వివరాలు సేకరించనున్నారు. ఒక్కో టీమ్‌లో నలుగురిని నియమించిన బల్దియా మొత్తం 96 టీమ్స్ ఏర్పాటు చేసింది. ప్రతి నియోజకవర్గంలో ఒక కాలనీని ఎంపిక చేసి ఒక్కో టీమ్ రోజూ కనీసం 40 ఇండ్లు సర్వే చేసేలా బాధ్యతలు అప్పజెప్పింది. వీరందరినీ పర్యవేక్షించేందుకు ప్రతి నియోజకవర్గానికి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించింది. గురువారం సీఎం రేవంత్ రెడ్డి సికింద్రాబాద్- కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వహాబ్ నగర్, కార్ఖానా ప్రాంతాల్లో కార్యక్రమాన్ని ప్రారంభించగా.. ఇక్కడున్న సుమారు 1500 కుటుంబాలను సర్వే చేయనున్నారు.

**ఇంటి పెద్ద మహిళే..**

ప్రతి కుటుంబంలో ఇంటి పెద్దగా సీనియర్ మహిళను తీసుకోనున్నారు. ఒక కుటుంబం ఒక చోట మాత్రమే నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, చనిపోయిన వారి వివరాలు, కొత్త ఫ్యామిలీ, మైగ్రేషన్, పర్మినెంట్ గా విదేశాలకువెళ్లిన వారి వివరాలు తీసుకుంటారు. ఈ నెల 8వ వరకు సర్వే చేసి 9న స్క్రూటినీ తర్వాత 10న ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. ఆ తర్వాత డిజిటల్ కార్డులు జారీ చేస్తారు. ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా గుర్తించి ఐడీ కార్డు ఇస్తారు.

**జీహెచ్ఎంసీ హెడ్డాఫీసులో ట్రైనింగ్ పూర్తి**

ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి సంబంధించి సిబ్బందికి గురువారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీసులో అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీశ్‌శిక్షణ ఇచ్చారు. జీహెచ్ఎంసీ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, తహసీల్దార్లు, ఏఎంసీలు, డీపీఓలు, సీఓలకు డిజిటల్ కార్డుల కోసం సేకరించాల్సిన వివరాలు, ఫార్మేట్స్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఐదు రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలని స్నేహ శబరీశ్ ఆదేశించారు.

## రేవంత్ రెడ్డి VS ఈటల సవాళ్లు





ప్రధాని మోదిని కలవడానికి తాము రెడీ అని సీఎం అంటే.. అంతకన్నా ముందు మూసీ నిర్వాసితుల దగ్గరకు వెళ్దాం రా అని సవాల్ విసిరారు ఈటల రాజేందర్. అక్కడ ప్రజలు రేవంత్ రెడ్డిని శెభాష్ అని మెచ్చుకుంటే తాను రాజకీయాల నుంచి తప్పకుంటానన్నారు. సెక్యూరిటీ లేకుండా రావాలని సవాల్ విసిరారు. తేల్చుకుందాం..రా…! ఆపరేషన్ మూసీలో మరో లేటెస్ట్ పరేషాన్ మొదలైంది. ఓవైపు రివర్ బెడ్‌లో ఇళ్ల కూల్చివేత, నిర్వాసితుల తరలింపు కార్యక్రమం జరుగుతోంది. మరోవైపు నిరసనలు భగ్గుమంటున్నాయి. పరస్పర విమర్శలతో తెలంగాణ రాజకీయం వేడెక్కుతోంది. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ బీజేపీ నేతలతో కలిసి మూసీ పరివాహక ప్రాంతంలో పర్యటించారు. నమామి గంగా ప్రాజెక్టులో 2 వేల 500 కిలోమీటర్ల దూరానికి కేంద్రం 20 వేల కోట్లు ఖర్చు చేయలేదు. మూసీ ప్రక్షాళనకు లక్షన్నర కోట్లతో ప్రాజెక్ట్ అంటే తమకు అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఐతే, ఈటల మూసీ బాటలో వుంటే మల్కాజ్‌గిరి అడ్డాగా విపక్షాలపై విమర్శల ఈటెను విసిరారు సీఎం రేవంత్ రెడ్డి. పేద వాళ్ళు ఎప్పుడూ మూసిలోనే ఉండాలా..? మీరు మాత్రం ఓట్లు వేయించుకుంటారా..? అంటూ విపక్షాలపై విమర్శలు సంధించారు సీఎం రేవంత్ రెడ్డి. మేం ఎవరినీ వదలం..అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారాయన. సీఎం వ్యాఖ్యలకు స్ట్రాంగ్ కౌంటరిచ్చారు ఎంపీ ఈటల రాజేందర్. మూసీ ప్రక్షాళనపై విమర్శలు చేయడం కాదు.. ఓట్లు వేయించుకున్న బీజేపీ ఎంపీలు ప్రజలకు ఏం చేశారో చెప్పాలని సవాల్ విసిరారు సీఎం రేవంత్ రెడ్డి. బీజేపీ ఎంపీలు కలిసి వస్తే ప్రధాని మోదీ దగ్గరకు వెళ్లడానికి తమకు ఎలాంటి బేషజాలు లేవన్నారు. ప్రధాని మోదిని కలవడానికి తాము రెడీ అని సీఎం అంటే.. అంతకన్నా ముందు మూసీ నిర్వాసితుల దగ్గరకు వెళ్దాం రా అని సవాల్ విసిరారు ఈటల రాజేందర్. అక్కడ ప్రజలు రేవంత్ రెడ్డిని శెభాష్ అని మెచ్చుకుంటే తాను రాజకీయాల నుంచి తప్పకుంటానన్నారు. సెక్యూరిటీ లేకుండా రావాలని సవాల్ విసిరారు.